


సోమవారం 25 మే 2026 పేజీలు : 10

# అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ





నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచుగూడెం వార్డులలో 15 కోట్ల రూపాయల అంచనా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం స్థానిక మున్సిపల్ పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన దగాకోరు కాంగ్రెస్ సర్కార్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచినా రైతాంగానికి చేసింది శూన్యమని, నమ్మి ఓటేసిన రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని డీసీఎంఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు.



# అక్రమ సంబంధం కోసం భర్త హత్య

అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి, శవాన్ని ప్రియుడి వ్యవసాయ భూమిలో పూడ్చిపెట్టిన ఘటన మనూర్ మండలం ఎల్గోయి గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. కాల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు.










# కొండాపూర్ పోలీస్ స్టేషన్లో సామాన్యులకు రక్షణ కరువేనా





**పిటిషన్ తీసుకోకుండా పోలీస్ స్టేషన్లో కూర్చొ పెట్టడం ఏంటి.**

**కొండాపూర్ పోలీస్ స్టేషన్ వీడియోలపై చర్చ..!**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో శనివారం రాత్రి జరిగిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయిల్ ఇంటి వద్ద సీసీ కెమెరాలు పగలగొట్టడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేద్దామని వెళ్లేసరికి సీసీ కెమెరాలు పగలగొట్టిన వారి బావ పోలీస్ స్టేషన్ లోపల హెడ్ కానిస్టేబుల్ కూర్చొ పెట్టడంపై ఇరువార్గాలు కొండాపూర్ స్టేషన్లో పోలీసులతో వాగ్వాదం ఒకరినొకరు తిట్టుకున్నారు. ఇద్దరు వ్యక్తులు పరస్పరం గొడవపడినట్లు సమాచారం. ఈ ఘటన అనంతరం ఇరువురు పోలీస్ స్టేషన్కు వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలిసింది. ఘటనలో ఆసక్తికరంగా మారింది ఒక వీడియో. ఫిర్యాదు చేసిన వ్యక్తుల్లో ఒకరు పోలీస్ స్టేషన్ బయట ఉండగా, మరో వ్యక్తి మాత్రం పోలీస్ స్టేషన్ లోపల సిబ్బందితో సౌకర్యంగా కూర్చొని మాట్లాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ వీడియోల్లో అతను పోలీస్ సిబ్బందితో దర్జాగా ముచ్చటిస్తున్నట్లు కనిపించడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "ఫిర్యాదు చేసిన ఇద్దరికీ సమానంగా వ్యవహరించారా..", 'ఒకరికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారా..' అంటూ గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. సోషల్ మీడియాలో కూడా ఈ వీడియోలపై విభిన్న కామెంట్లు వస్తున్నాయి. ఈ ఘటనపై అధికారికంగా పోలీసులు ఎలాంటి ప్రకటన చేయకపోయినా, వైరల్ వీడియోలతో కొండాపూర్ మండలంలో చర్చ మరింత వేడెక్కింది. అసలు గొడవకు కారణమేంటి.. పోలీస్ స్టేషన్లో జరిగిన పరిణామాలేమిటి.. అనే అంశాలపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. స్థానికంగా వైరల్ అవుతున్న వీడియోలు ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో కూడా చర్చకు దారితీశాయి.

# జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..





**జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగడానికి వీలులేదు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయండి.**

**వాహనాల తనిఖీ, బీట్, పెట్రోల్లింగ్ విధుల నిర్వహణపై అధికారులకు కీలక సూచనలు.**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదు.. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:బక్రీద్ పండుగ నేపథ్యంలో జిల్లా మీదుగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల నిర్వహణను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పుల్కల్, ఎంఎన్ఆర్, కవలంపేట్, ఇంద్రకరణ్, కొండాపూర్, మునిపల్లి చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. విధుల్లో పూర్తి అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి, లైట్ బ్యాటన్‌లను వినియోగించాలని సిబ్బందికి ఆదేశించారు. అదేవిధంగా ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా తప్పుడు వార్తలను ప్రచారం చేసినా, సోషల్ మీడియాలో అసత్య సందేశాలను ఫార్వర్డ్ చేసినా అలాంటి సంఘ విద్రోహ శక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## కొండాపూర్ రోడ్డు ప్రమాదం లో ఇద్దరు యువకులు దుర్మరణం.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మ్యూజియం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అర్ధ రాత్రి 12:30 గంటల సమయంలో గోటిలగుట్ట తండాకు చెందిన విక్రమ్ (27), మల్కాపూర్ గాయత్రి నగర్‌కు చెందిన అనిల్ (30) ఇద్దరు యువకులు పల్సర్ బైక్‌పై సంగారెడ్డి వైపు వెళ్తున్నారు. బైక్‌ను అనిల్ నడుపుతున్నట్లు సమాచారం. కొండాపూర్ మ్యూజియం సమీపంలోని టర్నింగ్ వద్ద బైక్ అదుపుతప్పి వేగంగా వెళ్లి చెట్టును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనపై విక్రమ్ తండ్రి కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి తెలిపారు.

## మల్కాపూర్ శివాలయంలో ఆకాశ ఇంద్రధనస్సు దర్శనం

**ఆధ్యాత్మిక వాతావరణంలో కనువిందు చేసిన ప్రకృతి అందాలు.**




**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలంలోని మల్కాపూర్ గ్రామ శివాలయం వద్ద ఆదివారం సాయంత్రం ఆకాశంలో కనిపించిన అందమైన ఇంద్రధనస్సు గ్రామ ప్రజలను, భక్తులను ఆకట్టుకుంది. ఆలయం పైన ఆకాశంలో రంగురంగుల వర్ణాలతో విరాజిల్లిన ఇంద్రధనస్సు చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. వర్షం అనంతరం మేఘాల మధ్య వెలిసిన ఈ ఇంద్ర్ధనస్సు శివాలయ పరిసరాలకు మరింత ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చింది. ఆలయ గోపురం వెనుక భాగంలో ఆకాశాన్ని అలంకరించిన ఇంద్రధనస్సు దృశ్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. పలువురు యువకులు, భక్తులు తమ మొబైల్ ఫోన్లలో ఈ అరుదైన దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రకృతి అందాలు దేవాలయాల వద్ద కనిపించడం శుభసూచకమని పేర్కొన్నారు. చిన్నారులు నుంచి పెద్దల వరకు అందరూ ఇంద్రధనస్సును ఆసక్తిగా వీక్షించారు. ప్రస్తుతం ఈ దృశ్యాలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ మల్కాపూర్ గ్రామానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

# ఓ హెడ్ కానిస్టేబుల్ నిర్వాహకం

**-- బ్యారక్‌లోనే మద్యం సేవిస్తున్నారని ఆరోపణలు**

**-- ఫోన్‌లో రికార్డు చేస్తుంగా లైట్లు ఆర్పేయడంపై పలు అనుమానాలు.**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** న్యాయం చేయాల్సిన పోలీసులు పలుకుబడి ఉన్న నాయకులకు వత్తాసు పలుకుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు కొండాపూర్ మండలంలో బలంగా వినిపిస్తున్నాయి. శనివారం రాత్రి మండల కేంద్రమైన కొండాపూర్‌లో ఇంటి వద్ద జరిగిన దాడిలో పిర్యాదు చేసేందుకు బాదితుడి స్టేషన్‌కు వెళ్తే ఓ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఏకంగా ప్రత్యర్థికి సంబందించిన వ్యక్తితో బ్యారక్‌లో కూర్చోని మందు సేవిస్తున్నారని బాదితులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగం అంతా బాదితుడు తన మొబైల్‌లో రికార్డు చేస్తుండగా ఆ హెడ్ కానిస్టేబుల్ లైట్లు , కెమెరాలను ఆపివేయడం పలు అనుమా నాలకు తావిస్తోంది. ఈ ఘటనకు సంబం దించిన వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపూర్ గ్రామానికి చెందిన ఇస్మాయి ల్‌కు, మహాబూబ్ అనే వ్యక్తికి గతంలో నుండి కూడా విబేదాలు ఉన్నాయి. ఈ విష యంలో 15 రోజుల క్రితం స్థానిక స్టేషన్‌లో పోలీసుల సమక్షంలో ఒకరి దగ్గరకు మరొకరు పోవద్దు పేపర్ కూడా రాసు కున్నారు. అయినప్పటికీ శనివారం రాత్రి మహాబూబ్ అనే వ్యక్తి ఇస్మాయిల్ ఇంట్లో లేని సమయంలో ఇంటి వద్ద గల సీసీ కెమెరాను పగుల గొట్టడంతో పాటు ఇంట్లో ఉన్న ఆడపిల్లలపై ఇష్టానుసారంగా బూతులతో రెచ్చిపోయాడు. ఈ విషయాన్ని ఇస్మాయిల్ తల్లి అతడికి ఫోన్‌లో చెప్పగానే అతడు నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళాడు. స్టేషన్‌లో ఎవరూ లేకపోవడంతో 10 నిమిషాలు అక్కడే వేచి చూసాడు. చివరకు స్టేషన్ వెనకాలే ఎవరో ఉన్నట్లు శబ్దం రావడంతో వెనకకు వెళ్ళి చూసారు. ఈ సమయంలో తన కుటుంబంపై దాడి చేసిన మహాబూబ్ బావ తో పాటు హెడ్ కానిస్టేబుల్ మద్యం సేవిస్తున్నారని సదరు బాదితుడు వాపోయారు. ఈ విషయంపై బాదితులు తక్షణమే పై అధికారులకు పోన్‌లో పిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న డిఎస్పీ సత్తయ్య వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై ఆరా తీసి సదరు పోలీసును సస్పెండ్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈవిషయంపై ఎస్సై సోమేశ్వరిని



వివరణ కోరగా రాత్రి 11 గంటలకు స్టేషన్‌కు డిఎస్పీ వచ్చి విచారణ చేయడం జరిగిందని, ఇప్పటివరకు అయితే ఇంకా పై అధికారుల నుండి ఎలాంటి నిర్ణయం రాలేదని వివరించారు.

**పోలీసుల తీరుపై పలు అనుమానాలు**

గత కొద్ది రోజులుగా కొండాపూర్ పోలీసుల తీరు పలు అనుమానాలకు దారి తీస్తోంది. మూడు వారాల క్రితం ఓ కేసు విషయంలో తొగర్‌పల్లి గ్రామానికి చెందిన ఓ నాయకుడిని స్టేషన్‌లో కింద కూర్చోబెట్టి ఇష్టానుపారం బూతులు తిడుతూ కుటుంబానికి దూరం అవుతావు అంటూ వార్నింగ్ ఇచ్చారని ఏకంగా ప్రెస్‌మీట్ పెట్టి మరీ బహిరంగగానే పోలీసులపై విమర్శలు చేశారు. ఇదే కాకుండా ఇటీవలే మల్కాపూర్ గ్రామానికి చెందిన ఒక దళితుడిని బూతులతో తిట్టినందుకు గానే ఆ వ్యక్తి పోలీస్ అధికారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు వేయడం జరిగింది. పోలీసులు న్యాయం కోసం వచ్చే వారికి కాకుండా కేవలం పలుకుబడి ఉన్నవారికి మాత్రమే సహకరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డికి ఆహ్వానం

పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవం



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 24:** మెదక్ జిల్లా శంకరంపేట ఆర్ మండలంలోని టీ మాందాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీలలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలకు మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదివారం వారి నివాసం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి వార్షికోత్సవ ఆహ్వాన శుభపత్రికను అందజేసి మహోత్సవానికి హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకరంపేట ఆర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బందారు స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ యాదగిరి, టీ మాందాపూర్ సర్పంచ్ రాణి గణేష్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యుడు దినేష్, రజిత, లాలు ముదిరాజ్ అధ్యక్షుడు కృష్ణ, సభ్యులు మల్లేష్, కరుణాకర్, అశోక్, కృష్ణ, చంద్రయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి.

మునిదేవుని పల్లి గ్రామ అవినీతిపై డిపిఓ నిర్లక్ష్యం ఎందుకు

అవినీతిపై పంచాయతీ అధికారుల చర్యలు ఏమాయె...

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండల పరిధిలోని మునిదేవునిపల్లి గ్రామంలో 15వ ఆర్థిక పంచాయతీ నిధులు 7లక్షలు గ్రామపంచాయతీ ఖాతాలో నుండి పంచా యతీ కార్యదర్శి, సర్పంచ్, ఉప సర్పంచ్, పనిచేయకుండానే పంచాయతీ డబ్బులు విత్ డ్రా అనే కథనం ప్రజా జ్యోతి దినపత్రికలో ఏప్రిల్ 22న ప్రచురించడంతో స్పందించిన పంచాయితీ అధికారి డివిల్పిఓ ఏప్రిల్ 22న విచారణ చేసి నివేదిక డిపిఓ కి అందజేశారు. నెల రోజులు కావస్తున్న అవినీతిపై డిపిఓ చర్యలు శూన్యమయ్యాయి.



ప్రజాజ్యోతి

అవినీతి విచారణ పై అధికారుల మౌనమేల

**ఆధారాలతో అవినీతి జరిగిన జిల్లా పంచాయతీ అధికారి నిర్లక్ష్యం.**




విచారణ చేసి నెలలు గడుస్తున్న అవినీతిపై ఎలాంటి చర్యలు లేవు.

**జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి.**

అధికారుల బదిలీల తర్వాత చర్యలు ఉంటా యని వినికిడి అధికారులు బదిలీపై వెళ్ళి పోతే చర్యలు ఎలా తీసుకుంటారు? విచా రణ జరిపి జిల్లా కలెక్టర్ చర్యలు తీసు కోవాలని అక్రమాలు చేస్తున్న పంచా యతీ పై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వేరే గ్రామాలు కూడా అవినీతికి పాల్పడే అవ కాశం ఉంటాయి దీనిని దృష్టిలో పెట్టు కుని జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్య లు తీసుకోవాలని గ్రామస్తులు, ప్రజలు కోరుతున్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** విదేశీ పర్యటనను దిగ్విజయవంతంగా ముగించుకొని హైదరాబాద్ కి చేరుకున్న రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారిని ఆదివారం పటాన్ చెరు గూడెం మహిపాల్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఇటీవల హరీష్ రావు కుమారుడు ఆర్చిష్మాన్ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తో పాటు సంగారెడ్డిఎమ్మెల్యే చింతా ప్రభాకర్,జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తదితరులు ఉన్నారు.

## అప్పులు తీర్చలేనని యువకుడు ఆత్మహత్య



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 24:** ఉన్న అప్పులు ఎలా తీర్చేదని మనోవేదనకు గురైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మండల కేంద్రం కొల్చారంకు చెందిన మంగళి వెంకటేష్ (42) మంగళవారం ఉదయం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై మహ్మద్ మోహినోద్దీన్ తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని వివరాలు సేకరించారు. ఎస్సై మహ్మద్ మోహినోద్దీన్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వెంకటేష్ కు ఇంతకు ముందు రోడ్డు ప్రమాదం జరుగగా కాలు విరిగింది చికిత్స కోసం చేసిన అప్పులు అలాగే నూతనంగా నిర్మించుకున్న అప్పులు ఎలా తీర్చేదంటూ గత రెండు మూడు రోజుల నుండి బాధపడుతు తనతో తెలిపాడని భార్య రేణుక తెలిపింది. భార్య రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ కు తరలించారు.మృతునికి భార్య, కుమారుడు సతీష్ కోడలు ఉన్నారు.మరణవార్త తెలుసుకున్న బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు చేరుకొని చేసిన రోదనలు మిన్నంటాయి. నేనుండగానే నా కొడుకుకు ఇ గతి పట్టిందని తండ్రి కిష్టయ్య చేసిన రోదన లు అందరిని కంటతడి పెట్టించాయి.

## పాముకాటుతో బాలుడు మృతి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) మే 24 :** నిద్రిస్తున్న సమయంలో పాముకాటు వేయగా ఓ బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వరిగుం తం గ్రామంలో ఆదివా రం ఉదయం మూడు గంటలకు చోటుచేసు కుంది. ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం వరిగుంతం గ్రామానికి చెందిన దండు సుదీర్ కుమారుడు తనీష్ ( 7 )ఇంటి ముంగిట ఆవరణలో తాతయ్య మానయ్య తో పాటు మనువడు గాఢ నిద్రలో ఉండగా ఎడమచేతి మధ్యన వేలుకు విషపూరితమైన పాము కాటు వేయడంతోనే తన కుమారుడు మృతి చెందాడని తండ్రి సుదీర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ సంబంధం కోసం భర్త హత్య








**-ప్రియుడితో కలిసి భర్తను చంపి ప్రియుడి పంటపొలంలో శవాన్ని పూడ్చిపెట్టిన భార్య**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, మే 25:** అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసి, శవాన్ని ప్రియుడి వ్యవసాయ భూమిలో పూడ్చిపెట్టిన ఘటన మనూర్ మండలం ఎల్గోయి గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. కాల్ డేటా ఆధారంగా కేసును ఛేదించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నారు. నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ముత్యం రెడ్డి (42)కు 12 సంవత్సరాల క్రితం మనూర్ మండలానికి చెందిన కల్పనతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ జీవితం సాధారణంగా కొనసాగుతున్న సమయంలో మూడు నెలల క్రితం మనూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గైని పండరితో కల్పనకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ విషయం ముత్యం రెడ్డికి తెలియడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో తమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన కల్పన, తన ప్రియుడు పండరితో కలిసి హత్యకు పథకం రచించింది. పథకం ప్రకారం ఈ నెల 16న ముత్యం రెడ్డిని భార్య కల్పన, ప్రియుడు పండరి కలిసి మద్యం సేవించేందుకు తీసుకెళ్లారు. అనంతరం ఎల్గోయి గ్రామ శివారులోని పండరి వ్యవసాయ భూమికి తీసుకెళ్లి హత్య చేశారు. ముందుగానే జేసీబీ సహాయంతో తవ్విన గోతిలో మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఈ నెల 18న తన భర్త కనిపించడం లేదంటూ కల్పన ఖేడ్ పోలీస్



స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసింది. ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసులు కాల్ డేటాను పరిశీలించగా గైని పండరితో తరచూ మాట్లాడినట్లు గుర్తించారు. దీంతో పండరిని అదుపులోకి తీసుకుని విచారించగా హత్య చేసిన విషయాన్ని అంగీకరించారు. అనంతరం మనూర్ తహసీల్దార్ సమక్షంలో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని వెలికితీసి, అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ హత్యలో మరెవరైనా సహకరించారా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. చాకచక్యంగా కేసును ఛేదించిన నారాయణఖేడ్ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్సై శ్రీశైలంను అభినందించారు.

# నేరేడు గుంటలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు

**-గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్**

**అందోలు, (ప్రజాజ్యోతి):** అందోలు మండలంలోని నేరేడు గుంట గ్రామపం చాయతీ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ ఈ పనులు చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలలో మురుగు నీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టుండగా, సమస్యను గుర్తించిన గ్రామపం చాయతీ అధికారులు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పనులు ప్రణాళి కాబద్ధంగా కొనసాగు తున్నాయని సర్పంచ్ తెలిపారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని అన్నారు. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా







తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొ న్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ త్వరి తగతిన పనులు పూర్తి చేయనున్నట్లు తెలి పారు. గ్రామంలో సర్పంచ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టడంపై గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పనులు పూర్త యితే మురుగు నీటి సమస్య తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడు తున్నారు.

# అభివృద్ధిలో ఆదర్శంగా ఇంద్రేశం మున్సిపాలిటీ







-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.
-వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్ద కంజర్ల, చిన్న కంజర్ల, రామేశ్వరంబండ, ఐనోలు, ఇంద్రేశం, బచుగూడెం వార్డులలో 15 కోట్ల రూపాయల అంచనా చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఆదివారం ఉదయం స్థానిక మున్సిపల్ పాలకవర్గం తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని 5 మున్సిపాలిటీలలో ప్రజలు నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, అవసరాలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు పరిధిలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో సీసీ రోడ్లు, యూజీడీలు, పార్కులు, రక్షిత మంచినీరు అందించడానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు..పరిశ్రమల సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుశంగుల ప్రమీల, వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రా రెడ్డి, కౌన్సిలర్ లు అంతిరెడ్డి,లావణ్య, పట్లోల లత రెడ్డి, పాశం ఊర్మిళ రెడ్డి, రమేష్, చిమల్దారి రమేష్, పట్లోళ్ల అంజలి రెడ్డి, అంబిలి, కో ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సుమతి, సల్మాన్ ఖాన్, నసీమ బేగం, మాజీ ప్రజా ప్రతినిధులు శంకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామచందర్, నర్సింలు, జంగారెడ్డి, బండి శంకర్, అనిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లారీల కోసం రోడ్డెక్కిన రైతన్న..




**కొల్చారం( ప్రజాజ్యోతి) మే 24 :** వరి ధాన్యంతూకం వేసి వారం రోజులు అవుతున్నప్పటికీ లారీలు రావడంలేదని సంగాయిపేటలో రైతులు రోడ్డెక్కారు. సుమారు గంటపాటు మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ట్రాన్స్పోర్ట్ లారీలు రావడంలేదని ప్రైవేట్ లారీలు ధాన్యం లోడ్ చేయాలంటే రూ. 15,000 వరకు డిమాండ్ చేస్తున్నారని రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు నిర్లక్ష్యం మూలంగానే లారీలు సకాలంలో రావడంలేదని లారీ ట్రాన్స్పోర్ట్ లను రైస్ మిల్లు యజమానులను అదుపులో ఉంచాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతుల ఆరోపించా రు. వారం రోజుల క్రితం గ్రామం నుండి వెళ్లిన లారీ ఇప్పటికి ఖాళీ కాకపోవడం అధికారులు పనితీరుకు నిదర్శనంగా రైతులు పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో అదనపు లారీలను ఏర్పాటు చేసి ధాన్యం ఖాళీ చేయించాలని రైతుల డిమాండ్ చేశారు. కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ మొయినుద్దీన్ సంగాయిపేటకు చేరుకుని రైతులకు సముదాయించి ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దుర్గమ్మ మమ్మల్ని చల్లంగా చూడమ్మా

వనదుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం..
తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు
మంజీరాలో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు





**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 24 :** దేశంలోనే రెండవ వనదుర్గామాత ఆలయంగా.. జనమేజ యుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాప న్నపేట మండలం ఏడుపా యల వనదుర్గామాత క్షేత్రం ఆదివా రం భక్తులతో జనసం ద్రమైంది. వారాం తపు సెలవు రోజు కావడం తో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపో యాయి. ఆలయ అర్చకులు పార్థివ శర్మ వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వనదుర్గమ్మ దర్శనం కల్పించారు.

# జాఫర్‌ఖాన్‌పేటలో భారీ అగ్నిప్రమాదం.. గ్రామస్తుల అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం

**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పంట పొలాల్లో కొయ్యకాలుకు మంట పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి వరి పొలాలంతా వ్యాపించాయి. సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంవైపు, గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లవైపు భారీ గా మంటలు చెలరేగాయి. దీంతో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అటువైపు ఫైర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. రెండు ఫైర్ ఇంజన్లతో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉండి మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు ట్రాక్టర్ల సహాయంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చుట్టు మట్టి కుప్పలు పోసి మంటలు రాకుండా చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, మోటార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈరవేన లస్మమ్మ కు చెందిన పూరి గుడిసెకు నిప్పంటుకుంది. వెంటనే మంటలను ఆర్పివేయడంతో పాక్షికంగా దగ్ధమైంది. రూ.లక్షల్లో ఆస్తినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్, గ్రామస్థులు కోరుతున్నారు.

# ఆత్మరక్షణే అస్త్రం..శారీరక దృఢత్వమే లక్ష్యం!








విజేత ఉన్నత పాఠశాలలో ఘనంగా ముగిసిన కిక్ బాక్సింగ్, కర్రసాము వేసవి శిక్షణ శిబిరం

మార్షల్ ఆర్ట్స్ రక్షణ కవచాలు: పురపాలక సంఘ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్

**నర్సాపూర్ మే 23 (ప్రజాజ్యోతి)** నేటి ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా విస్తరిస్తోందో.. దురదృష్టవశాత్తూ అదే స్థాయిలో విపరీత పోకడలు, సామాజిక దుర్ఘటనలు అంతే వేగంగా పెరుగుతున్నాయని నర్సాపూర్ పురపాలక సంఘ అధ్యక్షురాలు లక్ష్మి, ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట కాలంలో ప్రతి విద్యార్థి, ముఖ్యంగా బాలికలు కేవలం పుస్తకాల్లోని చదువులకే పరిమితం కాకుండా.. ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకునేలా ఆత్మరక్షణ విద్యలను రక్షణ కవచాలుగా మలచుకోవాలని వారు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని విజేత ఉన్నత పాఠశాలలో 'మెదక్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్' ఆధ్వర్యంలో గత నెల రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన కిక్ బాక్సింగ్, కర్రసాము వేసవి శిక్షణ శిబిరం ఆదివారంతో విజయవంతంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రాజు యాదవ్‌తో కలిసి హాజరైన పురపాలక సంఘ చైర్మన్, వైస్ చైర్మన్‌లు.. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు.

**కట్టుబడిన క్రమశిక్షణ.. అలరించిన సాహసాలు!**

మార్షల్ ఆర్ట్స్ అనేవి కేవలం శారీరక దృఢత్వానికి పరిమితం కావని, అవి విద్యార్థుల్లో ఏకాగ్రతను, అపారమైన ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విశ్లేషించారు. వేసవి సెలవులను టెలివిజన్లు, మొబైల్ ఫోన్లతో కాలాన్ని వృథా చేయకుండా, మన ప్రాచీన సంస్కృతికి అద్దంపట్టే సాంప్రదాయ కర్రసాముతో పాటు ఆధునిక కిక్ బాక్సింగ్‌లలో విద్యార్థులు అద్భుత నైపుణ్యం సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఎలాంటి సవాళ్లనైనా ధీటుగా ఎదుర్కొనే మనోధైర్యం ఈ విద్యల ద్వారా లభిస్తుందని అభిప్రాయపడ్డారు. మెదక్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, సంయుక్త కార్యదర్శి శేఖర్ ల పర్యవేక్షణలో జరిగిన ఈ ముగింపు వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన కిక్ బాక్సింగ్ విన్యాసాలు, కర్రసాము ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్ దాస్, అసోసియేషన్ కోశాధికారి సమీర్, సిద్ధార్థ్, ఆజాం శిక్షకులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొండివైఖరి వీడకుంటే ఐకేపీల ముట్టడి తప్పదు!

భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్.!

**నర్సాపూర్ మే 24 (ప్రజాజ్యోతి)** గింజ గింజనూ కొంటామన్న పాలకుల ప్రగల్భాలు క్షేత్రస్థాయిలో నీటిమూటలుగానే మిగిలిపోయాయని, ప్రభుత్వం తన మొండివైఖరి వీడకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ కేంద్రాల ముట్టడి తప్పదని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ హెచ్చరించారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రాలలో వడ్ల కుప్పలు పేరుకుపోయి అన్నదాతలు కన్నీరు పెడుతున్నా, ప్రభుత్వం మొద్దునిద్ర నటిస్తోందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి, మూసాపేట గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించి, రైతుల దీనస్థితిని పరిశీలించారు.



**ప్రగల్భాల కొనుగోళ్లు.. కన్నీటి కుప్పలు!**

ప్రభుత్వ ఉదాసీనత వల్లే సెంటర్లలో గూనసంచులు, కూలీల కొరత తాండవిస్తోందని, రైతుల పరిస్థితి అధోగతిగా మారిందని మల్లేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి, కలెక్టర్లను ఆదేశించి వారం రోజుల్లోగా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయించాలన్నారు. అన్నదాతకు భాజపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ.. వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి ఐకేపీ సెంటర్లను ముట్టడిస్తామని, రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నాలకు దిగుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ మండల అధ్యక్షుడు నీలి నగేష్, నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, సదానందం, మహేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిన్న రెరా చైర్మన్ సత్యనారాయణ.. నేటి విద్యా కమిషన్ చైర్మన్ మురళి..

**ఎందుకు రాజీనామాలు చేశారు.. ఏం జరుగుతోంది..**

హైదరాబాద్

సాధారణంగా ప్రభుత్వంలో అధికారులు రాజీనామా చేయడం అరుదుగా జరుగుతూ ఉంటుంది. రాజీనామా కోణాన్ని మీడియా లోతుగా అధ్యయనం చేస్తూ ఉంటుంది. అసలు విషయాన్ని బయటపడుతూ ఉంటుంది. ఒకవేళ వ్యక్తిగత ఆరోగ్యం బాగా లేకపోతే లేదా ప్రభుత్వంతో ఇబ్బందులు ఎదురైతే అధికారులు రాజీనామా చేస్తారు. ఒక స్థాయి అధికారులకు ప్రభుత్వంలో అండదండలు బాగా ఉంటాయి. ముఖ్యమంత్రి స్థాయిలో పరిచయాలు ఉంటాయి కాబట్టి జీతభత్యాలు కూడా అంతకుమించి అనే స్థాయిలో ఉంటాయి. మంచి హోదా కూడా ఉంటుంది కాబట్టి అధికార దర్పాన్ని కూడా బ్రహ్మాండంగా అనుభవించవచ్చు. ఇన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ రాజీనామా చేశారంటే కచ్చితంగా అనుమానించాల్సిందే. పైగా సర్వీస్ కూడా ఉన్నప్పుడు ఇటువంటి రాజీనామా వ్యవహారాలను సాధారణంగా చూడకూడదు.భారత రాష్ట్రపతి అధికారంలో ఉన్నప్పుడు ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. అప్పట్లో ఈ విషయం ఒక సంచలనం. ఆ తర్వాత ఆయన ఏపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు విద్యా కమిషన్ చైర్మన్గా పని చేశారు. అక్కడ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. పాఠశాలలను అభివృద్ధి చేసి.. సరికొత్త సౌకర్యాలు కల్పించారు. డ్రాప్ అవుట్లు తగ్గేలా చూశారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.. తద్వారా ఏపీ ప్రభుత్వ పాఠశాలలో ప్రమాణాలు పెరిగాయి. విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించారు. అది నచ్చి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మురళికి విద్యా కమిషన్ చైర్మన్గా పదవి కల్పించారు. ఇది క్యాబినెట్ ర్యాంకు హోదా పదవి.ఇటీవల తెలంగాణ విద్యా విధానంలో చేపట్టాల్సిన మార్పుల గురించి మురళి ప్రభుత్వానికి ఒక నివేదిక అందించారు. అందులో ప్రభుత్వ టీచర్ల జీతాలు ఎక్కువగా ఉన్నాయని.. వాటిని పెంచాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పదవ తరగతి, ఇంటర్ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని.. అవసరమైతే పదో తరగతి విద్యను కాస్త ప్లస్ 2 గా మార్చి.. తమిళనాడు, కేరళ స్థాయిలో విద్యా విధానాన్ని మార్చాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మురళి సమర్పించిన నివేదిక తెలంగాణ రాజకీయాలలో కలకలం సృష్టించింది. ముఖ్యంగా భారత రాష్ట్ర సమితి మురళి నివేదికను నెగిటివ్గా ప్రచారం చేయడం మొదలుపెట్టింది.. ఈ నివేదిక పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కాస్త ఆగ్రహంగా ఉన్నట్టు తెలిసింది. మురళి నివేదిక వల్ల ప్రభుత్వ టీచర్లలో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావన కలిగిందని సమాచారం. అప్పటినుంచి మురళి, ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయని ప్రచారం జరిగింది.కొంతకాలంగా మురళి కూడా తన మీద వస్తున్న విమర్శల పట్ల నిరాశ లో ఉన్నారని తెలుస్తోంది. అందువల్లే ఆయన తన పదవికి శుక్రవారం రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. రాజీనామా లేఖను ముఖ్యమంత్రి కార్యాలయానికి ఆయన పంపించారు.. మురళి కంటే ముందు రెరా చైర్మన్ సత్యనారాయణ కూడా తన పదవికి రాజీనామా చేశారు.. వాస్తవానికి రెరా అనేది అత్యంత డిమాండ్ ఉన్న విభాగం. ఒక రకంగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగానికి గుండెకాయ లాంటిది. ఈ పదవిలో సత్యనారాయణ ను రేవంత్ రెడ్డి ఏరికోరి నియమించారు. తనమీద ఎన్ని రకాల ఒత్తిళ్లు వచ్చినప్పటికీ రేవంత్ రెడ్డి ఏమాత్రం తగ్గకుండా సత్యనారాయణ ను నియమించారు. కొంతకాలం పాటు ఆయన కూడా సక్రమంగానే పనిచేశారు. అయితే ఇటీవల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మీద గులాబీ పార్టీ నెగటివ్ ప్రచారం చేయడం మొదలుపెట్టింది. సత్యనారాయణ మీద కూడా లేనిపోని ఆరోపణలు చేసింది. రాష్ట్ర విద్యా బడ్జెట్‌ను ప్రస్తుతమున్న స్థాయి నుంచి 18 శాతానికి పెంచాలని కమిషన్ సిఫార్సు చేసింది.

# రైతాంగాన్ని నట్టేట ముంచిన దగాకోరు కాంగ్రెస్ సర్కార్







-కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదా?

**ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిన్నారం/ప్రజాజ్యోతి** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడిచినా రైతాంగానికి చేసింది శూన్యమని, నమ్మి ఓటేసిన రైతులను ఈ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా జిన్నారంలోని డీసీఎంఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా పౌర సరఫరా అధికారి జయశ్రీ తో ఫోన్ లో మాట్లాడారు. రైస్ మిల్లర్ల లోడింగ్, అన్ లోడింగ్ సమస్యలపై ఆరా తీశారు. మిల్లర్ల మిల్లింగ్ కెపాసిటీ ఎంత? అందులో పారా బాయిల్డ్ రైస్, రా రైస్ మిల్లింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ చొరవతో స్పందించిన అధికారులు.. ఈ రోజు నుంచి రోజుకు నాలుగు లారీల చొప్పున పంపించి, వారం రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే విడతలో సంపూర్ణ రుణమాఫీ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తూ రైతులను అప్పులపాలు చేసిందన్నారు. ' పెట్టుబడి సాయం 'రైతు భరోసా' ఊసే లేదు. చివరికి అడిగినంత 'యూరియా' కూడా సకాలంలో సరఫరా చేయలేని చేతగాని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. అష్టకష్టాలు పడి పండించిన పంటను కొనే నాథుడే లేడు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వారాల తరబడి కళ్లాల పైనే మొలకెత్తుతోంది. అకాల వర్షాలకు వడ్లు తడిసి ముద్దవుతుంటే, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు ప్రభుత్వ యంత్రాంగానికి తీరిక లేదు. తేమ శాతం నెపంతో క్వింటాకు 3 నుండి 5 కిలోల వరకు 'తరుగు' పేరిట రైస్ మిల్ యజమానులు నిలువు దోపిడీ చేస్తున్నారు. నాణ్యత తగ్గిందనే సాకుతో కనీస మద్దతు ధర కంటే తక్కువకే కొంటూ రైతుల శ్రమను దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోంది. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ కోసం రైతులు రోజుల తరబడి క్యూలైన్ లో వేచి చూడాల్సి వస్తోంది. రాత్రింబవళ్లు చలికి, ఎండకు ఎండి, పాము కాట్లకు భయపడుతూ ధాన్యం కుప్పల వద్దే కాపలా కాయాల్సిన దుస్థితి వచ్చింది. కనీసం ధాన్యం నింపడానికి సరిపడా గన్నీ బ్యాగులు సరఫరా చేయలేకపోయారు. లారీల కొరత వల్ల రవాణా నిలిచిపోయి కొనుగోలు కేంద్రాలన్నీ గుట్టలుగా మారాయి. పంట అమ్మి వారాలు, నెలలు గడుస్తున్నా రైతు ధాన్యం డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం లేదు. చేతిలో పైసల్ లేక తదుపరి పంటకు పెట్టుబడి పెట్టలేక, తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక రైతులు మానసిక వేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుని, దళారులు తక్కువ ధరలకే పంటను కొంటున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం మిల్లర్ లు దళారులతో కుమ్మక్కై చేస్తున్న కృత్రిమ ఆలస్యమే అని స్పష్టమవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే మొద్దునిద్ర వీడి, యుద్ధప్రాతిపదికన ప్రతీ గింజా కొనుగోలు చేయాలి. తరుగు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టాలి. తడిసిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పించి 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నా చేస్తాం ' అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిన్నారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి ఎర్త్.. ఎవరికి బెర్త్..

## రేసులో ఈటెల, ధర్మపురి

హైదరాబాద్

తెలంగాణలో బీజేపీ బలపడుతున్న తరుణంలో, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ రాజకీయ వర్గాల్లోనూ వేడి పుట్టిస్తోంది. కేంద్రంలో మోదీ 3.0 సర్కార్ రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న తరుణంలో, తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పావులు కదుపుతున్న బీజేపీ, సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేసే దిశగా కొత్త నిర్ణయాలు తీసుకోబోతోంది. ఇప్పటికే రాష్ట్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కు కేబినెట్ ర్యాంకు ఇస్తారనే టాక్ ఢిల్లీ వర్గాల్లో వినిపిస్తోంది. ఆయనకు ఉన్న మాస్ ఇమేజ్, పార్టీ కేడర్‌లో ఉన్న పట్టును దృష్టిలో ఉంచుకుని ఆయన పోర్ట్‌ఫోలియోను పెంచే అవకాశం ఉంది. వాస్తవానికి ఆయన కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసుతో ఆయనను అసలు మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ లాంటి పార్టీలు డిమాండ్ చేస్తున్నారు. కానీ మోదీ భిన్నంగా ఆలోచించే అవకాశం ఉంది. తెలంగాణ రాజకీయాల్లో బలమైన నేతగా ఉన్న ఈటల రాజేందర్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారనే గాసిప్స్ బలంగా వినిపిస్తున్నాయి. బీసీ సామాజిక వర్గానికి చెందిన ఆయనను కేంద్రంలోకి తీసుకోవడం ద్వారా బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు గండి కొట్టవచ్చని బీజేపీ యోచిస్తోంది. ఆయనకు కేబినెట్ లేదా స్వతంత్ర హోదా కలిగిన రాష్ట్ర మంత్రి పదవి దక్కవచ్చని ప్రచారం. మహిళా కోటాలో, దక్షిణ తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే నేతగా డి.కె. అరుణ పేరు పరిశీలనలో ఉంది. జాతీయ స్థాయిలో పార్టీ ఉపాధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం ఆమెకు కలిసి వచ్చే అంశం. ఉత్తర తెలంగాణ నుంచి బలమైన వాయిస్ వినిపించే అరవింద్‌ను కూడా ఏదైనా కీలక బాధ్యతల్లోకి తీసుకునే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం బొగ్గు మరియు గనుల శాఖ మంత్రిగా ఉన్న జి. కిషన్ రెడ్డికి బాధ్యతల మార్పు ఉంటుందా అనే చర్చ కూడా నడుస్తోంది. ఆయనను పూర్తిగా పార్టీ సంస్థాగత పనులకు పరిమితం చేస్తారా లేదా ఇంకా కీలకమైన శాఖను అప్పగిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో బీజేపీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నందున, ఆయన అనుభవాన్ని ఎక్కడ వినియోగిస్తారనేది ప్రధాని నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.తెలంగాణలో 2028 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా మోదీ తన టీమ్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. కేబినెట్ లో చోటు కల్పించడం ద్వారా ఆయా ప్రాంతాల్లో బీజేపీ బలాన్ని పెంచుకోవాలన్నది వ్యూహం. ఒకవేళ కేబినెట్ విస్తరణ జరిగితే తెలంగాణ నుంచి కనీసం ముగ్గురు లేదా నలుగురికి అవకాశం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి మరోసారి కేంద్ర కేబినెట్‌ను పునర్ వ్యవస్థీకరించే అవకాశం లేదు. అందుకే వచ్చే ఎన్నికలకు ఇప్పుడే పూర్తి స్థాయిలో మంత్రివర్గ సమీకరణాలనులెక్కలోకి తీసుకోనున్నారు.

# ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు







**కొల్చారం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని అప్పాజీ పల్లి ఆదివారం గ్రామకంఠం లో ఉన్న నల్ల పోచమ్మలకు ఘనంగా బోనాలను సమర్పించారు. వార్షికోత్సవం సందర్భంగా అప్పాజీ పల్లి గౌడ సంఘం మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అందంగా పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలను నూతన వస్త్రాలు ధరించిన మహిళలు బోనం నెత్తిపై పెట్టుకొని ప్రధాన వీధుల్లో గుండా ఊరేగిస్తూ అమ్మ దీవించు తల్లి అంటూ నల్ల పోచమ్మ లకు నైవేద్యంతోపాటు బోనాలను సమర్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ ) నరేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, అంజగౌడ్, రంగగౌడ్, నాగరాజు గౌడ్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శంకర్ గౌడ్, రఘపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ చలం నర్సిములు,వార్డు సదాల నర్సింలు, రామాంజం, కదూరి సుశీలా, సావిత్రి, కొంగోటి వీరేశం, గ్రామ కార్యకర్తలు, చింతల సురేందర్, పార్టీ అధ్యక్షులు పహద్ పాషా. చింతల శేకులు పంచాయతీ కార్యదర్శి పణీంద్ర కృష్ణ, మరియు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మే 25 నుంచి 30 వరకు "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహణ

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 24 :** మే 25 నుంచి 30 వరకు "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించా లని జిల్లా కలెక్టర్ అధికా రులకు సూచించారు. ఆదివారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరం లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లాలో "మహిళా ఆర్థిక వారోత్సవం" నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమా లను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మహిళా సంఘాల ఆర్థిక పురోగతికి దోహదపడే విధంగా అవగాహన కార్యక్రమాలు, రుణ మేళాలు,మార్కెటింగ్ అవకాశాలు, నైపుణ్యాభి వృద్ధి శిక్షణలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. మే 25న అన్ని ఏ ఎల్ ఎఫ్ ,టీ ఎల్ ఎఫ్ స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మహిళా ఆర్థిక వారోత్స వంపై అవగాహన కల్పించ నున్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక గ్రూప్ సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యక్రమాల పై చర్చించనున్నారు. మే 26 నుండి 30 వరకు మహిళా సంఘాల ద్వారా ఉత్పత్తుల ప్రదర్శనలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమా లు, రుణ మేళాలు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్ర మాలు నిర్వహించను న్నారు. మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై ప్రత్యేక సహాయం అందించనున్నారు. మే 27న మహిళా వ్యాపారవేత్తలకు మున్సిపాలిటీలలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేవలు అందించనున్నారు. మే 28న ఐ ఎం ఎస్ కార్యక్రమాలపై అవగాహన, ఎస్ హెచ్ జి మహిళల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ నున్నారు. మే 29న రుణ మేళాలు, మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం, ఎస్ హెచ్ జి కు రుణాల మంజూరు కార్యక్రమాలు చేపట్టను న్నారు. మే 30న పీఎం ఏప్ ఎం ఈ పథకం కింద క్రెడిట్ లింక్ సబ్సిడీ రుణాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన మహిళా సంఘాలకు ప్రయోజనాలు కల్పించను న్నట్లు కలెక్టర్ తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే ఈ వారోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరా వు, మెప్మా పీడీ ఇందిరా, పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా విధులు నిర్వహించాలి





**లనిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు**

**బక్రీద్ ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి) మే 24 :** మెదక్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మఫ్టీలో, ప్రైవేట్ వాహనంలో తిరుగుతూ పోలీసు స్టేషన్లు, బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం తూప్రాన్ టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని అదనపు ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించారు. చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, సంబంధిత అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఆదేశించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి పారదర్శకంగా నిర్వహించా లని సూచించారు. అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపా లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెక్‌పోస్టు ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది ట్రాఫిక్ బ్యాటన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్లు తప్పనిస రిగా వినియోగించాలని సూచించారు.

## నలగండ్లలో ఆకాశాన్ని తాకుతున్న భూముల ధరలు

**హైదరాబాద్ :** నలగండ్ల రియల్ ఎస్టేట్ రంగం మధ్య తరగతి అంచనాలు దాటి ఆకాశాన్ని తాకుతోంది. అమ్మకాలు లేక పోయినా ధరలు దిగనంటున్నాయి. ప్రధాన రహదారికి ఆనుకున్న స్థలాలకు డిమాండ్ పీక్స్ కు చేరుకుంది.ఓవైపు గచ్చిబౌలి, మరోవైపు బీహెచ్ఈఎల్, లింగంపల్లి మధ్యలో రియల్ వెలుగులతో ఎగసిపడుతున్న ప్రాంతం నలగండ్ల. ఓ పదేళ్ల క్రితం నలగండ్లలో ఇల్లు కొనాలి అంటే వామ్మో అంత దూరం ఎందుకులే అనుకునేవాళ్లు. ఇప్పుడు అదే నలగండ్లలో వామ్మో సొంతిల్లు కొనగలమా అంటూ నోరెళ్ల బెట్టే పరిస్థితి వచ్చేంది. అంతలా పదేళ్ల కాలంలో చూస్తూ చూస్తూనే నలగండ్ల రియల్ రంగం ఊహించని స్థాయిలో ఎదిగింది.నలగండ్ల సమీపంలో ముళ్లపొదలు, నిర్మాణుష్య ప్రాంతాలు సైతం బుల్డోజర్లతో తవ్వి ప్రధాన రహదారులుగా మార్చేస్తున్నారు. తల్లిదండ్రులు హైదరాబాద్‌లో ఉంటూ విదేశాలలో వారి పిల్లలు స్థరపడ్డారంటే కచ్చితంగా నలగండ్లలో కనీసం ఓ వందగజాల స్థలం లేదా లగ్జరీ అపార్ట్మెంట్‌లో ఖరీదైన ఫ్లాట్ ఇప్పటికే కొనేసి ఉంటారు. ఒకప్పుడు చేతినిండా బ్లాక్ మనీ ఉన్నవాళ్లు సైతం ఇలా నలగండ్లలో కారుచౌకకు భూములు భారీగా కొనేశారు. ఇప్పుడు అవే భూములు బంగారాన్ని తలదన్నేలా డిమాండ్ పలుకుతున్నాయి.

విశాలమైన రోడ్లు, గ్రీనరీ మధ్యలో కాలనీలతో కాలుష్యానికి దూరంగా ఉన్న నలగండ్ల,రియల్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. విదేశాల?లో ఉద్యోగాలు, బ్లాక్ మనీ పెట్టుబడిగా పెట్టేవారికి నల్లగండ్ల అనుకూల ప్రాంతంగా మారింది.

నలగండ్లలో స్థలాల రేట్లు ఇలా ఉన్నాయి.

ప్రాంతం/లేఅవుట్ రకం సగటు గజం ధర 100 గజాలల అంచనా ధర

వెంచర్ లోపలి ప్లాట్లు లక్ష నుంచి లక్షన్నర కోటి నుంచి కోటిన్నర పెట్టాలి.


హుడా లే అవుట్స్ లక్షన్నర పైమాటే కోటిన్నర పైగా పెట్టాలి

రోడ్డుకు సమీపంలో ఉన్న ప్లాట్లు రెండు లక్షల పై మాటే రెండు కోట్లు ఖర్చు చేయాలి

మెయిన్ రోడ్డుకు ఆనుకొని ప్లాట్ ఉంటే మూడు లక్షలపై మాటే మూడు కోట్లపైగా పెట్టాలి.

నలగండ్ల పరిసర ప్రాంతాల్లో గజం భూమి కొనాలంటే అక్షరాల లక్ష పెట్టాల్సిందే. వందగజాలు జాగా మీ సొంతం కావాలంటే కోటికిపైగా చెల్లించుకోవాల్సిందే. అదికూడా వెంచర్ కాస్త లోపలకు ఉన్న ప్లాట్లు మాత్రమే మీకు దక్కుతాయి. అలా కాదని రోడ్డు కాస్త సమీపంలో వంద గజాలు భూమి కొనాలనుకుంటే తక్కువలో తక్కువగా 2కోట్లు పైమాటే.తెల్లాపూర్, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు నలగండ్లకు దగ్గరగా ఉండటంతో ఐటీ ఉద్యోగులు నలగండ్లపై కన్నేశారు. ట్రాఫిక్ కష్టాల లేకుండా త్వరగా ఆఫీసులకు వెళ్లాలంటే నలగండ్ల అనువైన ప్రాంతం కావడంతో గత రెండేళ్ల కాలంలో ఇక్కడ రియల్ భూమ్ పీక్స్‌కు చేరుకుంది. ఇక్కడున్న హుడా లేవుట్‌లో గజం భూమి లక్షలకు పైమాటే అదే రోడ్డుకు సమీపంలో ఉంటే రెట్టింపు ధరలు పలుకుతున్నాయి.గోపనపల్లి పరిసర ప్రాంతాల నుంచి గచ్చిబౌలి వచ్చేవారికి నల్లగండ్ల షార్ట్ కట్‌గా మారింది. గత ఏడాది కాలంగా ఇక్కడ రియల్ రంగం అత్యంత వేగంగా పరుగులు పెడుతోంది. నలగండ్ల రియల్ ఎస్టేట్ రంగం మధ్య తరగతి అంచనాలు దాటి ఆకాశాన్ని తాకుతోంది. అమ్మకాలు అంతలా లేక పోయినా ధరలు మాత్రం కిందికి దిగనంటున్నాయి. సొంత ఇంటి కల సాకారం చేసుకోవాలంటే, అపార్ట్మెంట్ లలో ఫ్లాట్లు కొనండి కానీ, ఇండివీడ్యూవల్ హౌస్ అంటూ కనీసం ఆలోచనలకు కూడా రానివ్వొద్దంటున్నారు స్థానికులు.ప్రధాన రహదారికి ఆనుకున్న స్థలాలకు డిమాండ్ పీక్స్ కు చేరుకుంది. వీటిలో గజం స్థలం 3లక్షలు, వంద గజాలు మూడు కోట్లకుపైగా అమ్మకాలు సాగుతున్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి






**డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
**సన్నవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి**
**గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు**
**మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 24:** పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మెదక్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,జిల్లా అధికారులు,పోలీస్ అధికారులు, పాల్గొన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ యాసంగి- 2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవం తంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్ప టికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్నవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికా రులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే వని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషా లను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహ న కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించా రు. అవగాహన కార్యక్రమా ల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతిని ధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరా ల శాఖ తరపున అవసర మైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు. 100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,** మంత్రివర్గం సన్నవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద, డీఎస్పీలు , రైస్ మిల్లుల యజమానులు , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లపై నిబంధనల కత్తి

హైదరాబాద్

ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్టుగా ఉంది. తాము నిర్వర్తించాల్సిన బాధ్యతలను సరిగా నిర్వహించకుండా, రాష్ట్రంలోని ప్రైవేటు రైస్ మిల్లర్లపై పడుతుండటంతో.. నిర్దిష్ట సమయంలోగా బియ్యాన్ని అటు ఎఫ్‌సీఐకి, ఇటు సివిల్ సప్లకి సరఫరా చేయలేక, చివరికి డిఫాల్టర్లుగా మిగులుతున్నామని మిల్లర్లు ఆవేదన చెందుతున్నారు.ఇలా డిఫాల్టర్లుగా మారకుండా ఉండేందుకు రైస్ మిల్లర్లు పక్కదారిపట్టేలా ప్రభుత్వమే నిబంధనల పేరుతో తమ భవిష్యత్తుతో ఆటలాడుకుంటుందని వారంటున్నారు. పైగా తాము పాటించని నిబంధనలను బూచిగా చూపెడుతూ, 25 శాతం పెనాల్టీని.. దానికి తోడు గా 12 శాతం వడ్డీని కూడా వసూలుచేస్తూ, తమ నడ్డి విరుస్తున్నట్టు రైస్ మిల్లర్లు గగ్గోలు పెడుతున్నారు. దీనితో వీటన్నింటినీ భరించే శక్తి లేక, అక్రమ మార్గాలను ఎంచుకుంటున్నట్టు మిల్లర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ప్రతి సీజన్‌లోనూ ధాన్యం సరఫరా నుంచే రైస్ మిల్లర్లపై ఒత్తిడి మొదలవుతుందని వారంటున్నారు. నిజానికి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయాలి. ఆ ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం బియ్యాన్ని మిల్లర్లు ఇవ్వాలి. బియ్యాన్ని మిల్లర్లు రవాణా చేసేటప్పుడు గోదాముల్లో సరైన స్థలం ఉండాలి.ఈ మూడు అంశాల్లో ప్రభుత్వ అధికారులు, సివిల్‌సప్లై విభాగాలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే..

# కమర్షియల్ రియల్ ఎస్టేట్లో కింగ్

హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణం ఉంది. కార్పొరేట్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వెనకాడుతున్నాయి. ఉన్న ఉద్యోగులను సైతం తొలగిస్తున్నాయి. సాధ్యమైనంతవరకు మెరుగైన టెక్నాలజీతో.. తక్కువ మ్యాన్ పవర్ తో పనులు చేయించుకుంటున్నాయి. దీంతో కంపెనీల పెట్టుబడులు చాలా వరకు తగ్గిపోయాయి. కార్పొరేట్ ఆఫీస్ లీజు కూడా నేల చూపులు చూస్తోంది. ఇలాంటి సమయంలో ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది హైదరాబాద్.కమర్షియల్ రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ కింగ్ లాగా దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు హైదరాబాద్ నగరంలో విస్తృతంగా ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో కార్యాలయాల స్థలాల లీజింగ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా లక్ష నుంచి పదిలక్షల విస్తీర్ణం వరకు విస్తీర్ణం ఉన్న కార్యాలయాలలో ఆయా సంస్థలు తమ పనులు మొదలుపెడుతున్నాయి. భారీ ధరకు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ప్రస్తుత ఏడాది తొలి త్రైమాసికంలో హైదరాబాద్ నగరంలో 69% అభివృద్ధి నమోదయింది. గతంలో ఇది 40 శాతం వరకు ఉండేది. గత ఏడాది ఇదే సమయానికి 26 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి లీజింగ్ జరిగింది.ఈ సంవత్సరం ఈ సమయానికి 44 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణానికి అది పెరిగింది. అదే కాదు గడిచిన మూడు నెలల్లో ఏకంగా 59 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కార్యాలయాల లావాదేవీలు జరిగాయి. ఇందులో భారీ కార్యాలయాల స్థలాల వాటా 75% గా ఉంది. ఇందులో 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న కార్యాలయాల వాటా 8 శాతం ఉంది. ఐదు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ కంపెనీలు తమ కార్యాలయాలను ఏర్పాటు చేశాయి. మిడిల్ రేంజ్ లో కార్యాలయాల స్థలాలు 50వేల నుంచి లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశాయి. వీటి వాటా ఏకంగా 17 శాతం ఉంది. ఇక 10 లక్షల చదరపు అడుగుల లీజింగ్ భాగంలో కూడా ఒప్పందం కుదిరింది. దీని వాటా కూడా రెండు నుంచి మూడు శాతం వరకు ఉండే అవకాశం ఉంది.ఇటీవల ఉబర్ కంపెనీ గ్లోబల్ క్యాబబులిటీ సెంటర్ విస్తరణ కోసం హైదరాబాద్ ఐటి కారిడార్ పరిధిలోని మీనాక్షి ఎకో పార్కులో ఏకంగా 9.1 లక్షల చదరపు అడుగుల కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది. జనవరిలో వీరుని లీజుకు తీసుకుంది. దాదాపు మొత్తం 10 అంతస్తుల్లో ఈ సంస్థ కార్యాలయాన్ని నిర్వహిస్తోంది. ప్రతి నెల దీనికి 5.86 కోట్ల అద్దె చెల్లిస్తోంది. చదరపు అడుగుకు 65 రూపాయల అద్దె చెల్లిస్తున్నట్టు సమాచారం. ప్రతి మూడు సంవత్సరాలకు 15% పెరుగుతుంది. పది సంవత్సరాలపాటు లీజు ఒప్పందం ఉంటుంది. మొత్తంగా 10 సంవత్సరాల వరకు చెల్లించే ఏకంగా 839 కోట్ల వరకు ఉంటుంది..హైదరాబాద్ నగరంలో ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద లీజింగ్ ఒప్పందంలో ఇది ఒకటి. హైదరాబాద్ నగరంలో స్థలాలు విస్తీర్ణంగా ఉండడం.. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యకలాపాలు సాగించే అవకాశం ఉండడం.. ఐటీ రంగం.. ఫార్మా రంగం అద్భుతంగా ఉండడంతో ఫైనాన్స్.. మొబిలిటీ వంటి రంగాలలో దిగ్గజాలుగా ఉన్న సంస్థలు హైదరాబాద్ నగరం వైపు దృష్టిసారిస్తున్నాయి. బెంగళూరు, ముంబై, చెన్నై వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాదులో అద్దె తక్కువగా ఉంది. అందువల్లే కంపెనీలు ఇక్కడికి వస్తున్నాయి.

# పెద్ద శంకరం పేట చిలపల్లిలో వరుస చోరీల కేసులు

## కోటిన్నర కు కన్నం పెట్టిన జాదూ గాళ్ళు
## పది రోజుల్లో ఛేదించిన మెదక్ పోలీసులు కోటి ముప్పై ఐదు లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల రికవరీవిలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలివిశేషంగా కృషి చేసిన పోలీసు బృందాలకు రివార్డులుజిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు









**మెదక్ (ప్రజాజ్యోతి) మే 24 :** మెదక్ జిల్లా పెద్దశంకరంపేట మండలం చిలపల్లి గ్రామంలో వరుసగా జరిగిన చోరీల కేసులను మెదక్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. దొంగిలించబ డిన భారీ మొత్తంలో బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పూర్తి వివరాలను ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడిస్తూ ఈ నెల 14వ తేదీ రాత్రి గ్రామంలోని తాళం వేసిన ఐదు ఇండ్లను లక్ష్యంగా చేసుకున్న దుండగులు తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడ్డారు. సుమారు 109 తులాలు 9 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండున్నర కిలోల వెండి వస్తువులు, రూ.19 వేల నగదు అపహరించారు. మరో ఇంట్లో మూడు తులాల బంగారం దొంగిలించారు. ఘటనపై కేసులు నమోదు చేసిన పోలీసులు దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితుల ను గుర్తించి రామాయం పేట సమీపంలో చాకచ క్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 929.7 గ్రాముల బంగారం, 1.7 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు జాదవ్ జైరాం నాయక్ అలియాస్ జెమ్లా నాయక్‌పై ఇప్పటికే పలు జిల్లాల్లో అనేక చోరీ కేసులు ఉన్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. శంకరంపేట-ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఐదు కేసులతో పాటు కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో జరిగిన మరో 12 కేసులను కూడా నిందితుడు ఒప్పుకున్నాడు. మొత్తం 17 కేసుల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు వెల్లడించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా వారిని త్వరలో అరెస్ట్ చేస్తామని ఎస్పీ తెలిపారు.నిందితులను వేగంగా పట్టుకున్నందుకు బాధితులు రాములు, మాణిక్ రెడ్డి జిల్లా ఎస్పీతో పాటు కేసు దర్యాప్తు చేసిన పోలీసు సిబ్బందిని శాలువాలతో సన్మానించా రు. ఈ సందర్భంగా బాధితుడు రాములు మాట్లాడుతూ తమ బంగారం మళ్లీ దొరుకుతుందని ఆశించలే దని, దొంగతనం జరిగిన ప్పటి నుంచి పోలీసులు అండగా నిలిచి ధైర్యం చెప్పారని తెలిపారు. రాత్రింబవళ్లు కష్టపడి కేసును ఛేదించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కేసులో విశేషంగా కృషి చేసిన ఐదు ప్రత్యేక బృందాల సిబ్బందికి రివార్డులు, నగదు పురస్కారాలు అందజేశారు. ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే ముందు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, విలువైన బంగారాన్ని బ్యాంక్ లాకర్లలో భద్రపరచు కోవాలని అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100ను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు రేణుక రెడ్డి, జార్జ్, సందీప్ రెడ్డి, ఎస్ఐలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య, సీసీఎస్ బృందం, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి ఫ్యూచర్ ఏంటీ...

**కరీంనగర్**

తెలంగాణ బీజేపీలో ఫైర్ బ్రాండ్ గా పేరు తెచ్చుకున్న బండి సంజయ్ కుమార్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. అమిత్ షా , మోదీల నమ్మకస్తుడిగా, హిందుత్వ వాదాన్ని బలంగా వినిపించే నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ, ఇటీవలి కొన్ని పరిణామాలు ఆయన ప్రమోషన్‌కు అడ్డంకిగా మారుతాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మోదీ 3.0 క్యాబినెట్‌లో ప్రస్తుతం సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్‌కు త్వరలో జరగబోయే విస్తరణలో కేబినెట్ ర్యాంక్ దక్కుతుందనే ప్రచారం ఒకవైపు సాగుతోంది. తెలంగాణలో బీజేపీ ఎదుగుదలకు ఆయన వేసిన పునాదులు, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో ఆయనకున్న క్రేజ్ దీనికి ప్రధాన కారణాలు. అయితే, ఈ సమీకరణాల్లో ఆయన కుమారుడికి సంబంధించిన కేసు పరిణామాలు హైకమాండ్ నిర్ణయంపై ప్రభావం చూపుతాయా అన్నది అసలు ప్రశ్న. ఒకవేళ ఆయనకు ప్రమోషన్ ఇస్తే, పార్టీ క్రమశిక్షణ కంటే విన్నింగ్ హార్స్ కే ప్రాధాన్యత ఇచ్చారనే విమర్శలు వచ్చే అవకాశం ఉంది.తెలంగాణలో బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన నేత కావడం బండి సంజయ్‌కు ఉన్న అతిపెద్ద ప్లస్ పాయింట్. రాష్ట్రంలో బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ వంటి నేతలతో బ్యాలెన్స్ చేయాలంటే, బండి సంజయ్‌ను కేంద్రంలో కీలకమైన పదవిలో ఉంచడం ఢిల్లీ పెద్దలకు అనివార్యం. కేవలం పనితీరునే కాకుండా, 2028లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ హైకమాండ్ ఆయనను పక్కన పెట్టే సాహసం చేయకపోవచ్చు.బండి సంజయ్ కుమారుడు పోక్సో కేసులో ఇరుక్కోవడం ఆయనకు సమస్యగా మారింది. బీజేపీ ఎప్పుడూ వారసత్వ రాజకీయాలకు , అక్రమాలకు వ్యతిరేకమని చెబుతుంటుంది. ఈ వివాదం సమయంలో ఆయనకు కేబినెట్ ర్యాంక్ ఇస్తే, ఆరోపణలు ఉన్న కుటుంబ సభ్యుల పట్ల పార్టీ మెతక వైఖరి అవలంబిస్తోందనే సంకేతాలు వెళ్తాయి. ఒకవేళ ఇదే కారణంతో ఆయనను తప్పిస్తే లేదా ఉన్న పదవిలోనే ఉంచితే మాత్రం, అది సంజయ్ రాజకీయ ప్రస్థానానికి ఒక స్పీడ్ బ్రేకర్ లాంటిదే అని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకప్పుడు తెలంగాణ బీజేపీ అంటే బండి సంజయ్ అన్నట్లు ఉండేది. కానీ ఇప్పుడు ఈటల రాజేందర్ జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతున్నారు, రఘునందన్ రావు వంటి వారు కూడా రేసులో ఉన్నారు. ఈ క్రమంలో తన ఉనికిని కాపాడుకోవడానికి సంజయ్ తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. పార్టీపై ఎంతో నమ్మకంగా ఉన్నానని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా అధిష్టానం ఏ బాధ్యత ఇచ్చినా చేస్తానని ఆయన చెబుతున్నప్పటికీ, లోపల మాత్రం ప్రమోషన్ కోసం గట్టిగానే ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయిలో కేబినెట్ మంత్రులుగా ఉండేవారికి కేవలం దూకుడు మాత్రమే కాదు, పరిపాలనా దక్షత కూడా ఉండాలని అధిష్ఠానం భావిస్తోంది. బండి సంజయ్ కేవలం హిందుత్వ ఫేస్ గానే మిగిలిపోతారా లేక అడ్మినిస్ట్రేటర్ గా గుర్తింపు తెచ్చుకుంటారా అనే దానిపైనే ఆయన పదోన్నతి ఆధారపడి ఉంటుంది.బండి సంజయ్ రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక సంధి కాలంలో ఉంది. సామాజిక సమీకరణాలు ఆయనను కాపాడుతాయా లేక వివాదాలు ఆయన వేగాన్ని తగ్గిస్తాయా అన్నది తేలాల్సి ఉంది. ఏది ఏమైనా, తెలంగాణలో బీజేపీ దూకుడు తగ్గకూడదంటే బండి సంజయ్ వంటి మాస్ లీడర్ కేంద్రంలో కీలక పాత్రలో ఉండటం పార్టీకి అవసరమేనని క్యాడర్ నమ్ముతోంది.

# ఆటలలో రారాజు ఫుట్బాల్,, క్రీడాకారులు ఏకాగ్రత శక్తియుక్తుల సమన్వయంల





200 దేశాలకు ప్రియమైన ఆట 500 కోట్ల అభిమానుల క్రీడా,,,, క్రీస్తుపూర్వం నుండి కుజు క్రీడనుండి మార్పు,,,, 1872 లోని ఇండియాలో ఊపందుకున్న ఫుట్బాల్,,, ఒలంపిక్ లో ఫైనల్ కు చేరిన ఇండియా,,, 1952లో ఆసియా గోల్డ్ మెడల్ సాధించిన ఇండియా ఫుట్బాల్ టీం,, తెలంగాణ వాసి కోచ్ అబ్దుల్ రహీం ఆదర్శనీయుడు,,,, ప్రపంచంలోనే అత్యధిక క్రేజీ మరియు అభిమానులు కలక్రీడ,,,, రామాయంపేట ప్రజా జ్యోతి మే 24,, క్రీడా మానవుని కాకుండా సకల జీవరాసులకు స్పందన మరియు జీవశక్తి ఉత్పాదనకు మనుగడకు మార్గం ఆటలు ఆడడం ఆరోగ్యం మానసిక ఉల్లాసం ఆనందం సంతోషాలకు మూలం ఆటల్లో రారాజు ఫుట్బాల్ ఈరోజు ప్రపంచంలో 200 దేశాలు కాకుండా ప్రపంచవ్యాప్తంగా 500 కోట్ల అభిమానుల అద్భుత క్రీడా ఫుట్బాల్ ఇది క్రీస్తుపూర్వం చైనా రాజవంశీల కుజు అనే క్రీడతో ప్రారంభమైందని ఫుట్బాల్ చరిత్ర తెలుపుతున్నది సైనికులకు వ్యాయామం మరియు శక్తి కోసం ఈ క్రీడను షాన్ అనే రాజు నిర్వహించేవాడు అనంతరం అది మార్పు చెందుతూ ఫుట్బాల్ క్రీడా పూర్తిగా మారడానికి వేల సంవత్సరాలు పట్టింది అనంతరం కేం బ్రిడ్జి అమెరికా విశ్వవిద్యాలయంలో దీనికి ఒక రూపం ఏమని బంధాలు ఏర్పాటు చేసిన కొన్ని సంవత్సరాల తర్వాత మార్పులు చేర్పులతో 19వ శతాబ్దంలో పూర్తి క్రీడా మార్పు చెందింది 1848 నుండి 1863 1872 ప్రాంతాలలో ఫుట్బాల్ బ్రిటన్ మరియు బ్రెజిల్ దేశాలలో వ్యాప్తి చెందింది మొదటి మ్యాచ్ ఇంగ్లాండ్ మరియు నిర్వహించడం జరిగిందని చరిత్ర తెలుపుతున్నది ఫుట్బాల్ క్రీడలు యుద్ధ రంగం కనిపిస్తుంది గోల్కీపర్ ఒక రాజుగా అతనికి అంగరక్షకులుగా ఉన్న పది మంది క్రీడాకారులు రక్షిస్తూ ఉండడం ఎదుటి జట్టు దాన్ని ఛేదించి గోల్ చేయడం ఒక అద్భుతం గోల్ చేయడానికి ఏకాగ్రత మరియు పట్టుదల పరుగు శక్తులను అందించేదే ఫుట్బాల్ క్రీడ భారతదేశంలో కూడా బ్రిటిష్ సైనికుల సహకారంతో బెంగాల్లో ఫుట్బాల్ వ్యాప్తి చెందింది బెంగాల్ క్రీడాకారులు అంతర్జాతీయంగా కూడా కీర్తి సాధించడమే కాకుండా ఫుట్బాల్ కు ప్రాణం పోశారు ఇప్పటికీ భారతదేశంలో బెంగాల్ మరియు ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యమైన క్రీడగా ఆయా ప్రజలు ఆదరిస్తారు భారతదేశానికి ఇప్పుడు ఫుట్బాల్ లో కింది స్థానంలో ఉన్న ఒకప్పుడు ఒలంపిక్ లో ఆస్ట్రేలియా లాంటి దేశాలను ఓడించి ఫైనల్ కి వెళ్లి షూలు లేకపోవడంతో స్కూలు లేకుండా ఆడిన భారత జట్టు ఇంగ్లాండ్ క్రీడాకారుల పైశాచిక చర్యలతో ఓటమిపాలైంది 1952 ఆసియా గోల్డ్ మెడల్ సాధించి అప్పుడే భారతదేశం అంతట కూడా 50 సంవత్సరాల క్రితం ప్రతి మైదానంలో ఫుట్బాల్ కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది ఆడడం కూడా అప్పట్లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఫుట్బాల్ కు ఎంతో ఆదరణ ఉండేది ఇప్పుడు క్రికెట్ మోజులో పడి యువత మరియు విద్యార్థులు కూడా ఎలాంటి కష్టతరమైన ఆటలకు దూరమై ఉన్న ఫుట్బాల్ మాత్రం ప్రస్తుతం ప్రపంచంలో ఇండియా కూడా ముందుకు వెళ్లడమే కాకుండా అనేక ప్రాంతాల్లో క్లబ్బులు ఏర్పడి క్రీడాకారులను అభివృద్ధి చేయడం జరుగుతుంది మన తెలంగాణవాసి సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ సాధించిన ఘనత కోచ్ ఆయన హైదరాబాద్ జట్టును జాతీయస్థాయిలో గెలిపించి నిలబెట్టడమే కాకుండా ఒలంపిక్ లో కూడా భారత జట్టును ఫైనల్ తీసుకువెళ్లి ఆదర్శప్రాయుడుగా తన జీవితం ఫుట్బాల్ కు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఇలా ఫుట్బాల్ ప్రపంచ దినోత్సవం సందర్భంగా అని ఉండాలి రామాయంపేట యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ 15 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో క్రీడాకారులను తయారు చేయడమే కాకుండా ముగ్గురు క్రీడాకారులు జాతీయస్థాయిలో రామాయంపేట నుండి ఉండడం గర్వకారణం రాష్ట్రస్థాయి ఎన్నో జిల్లా స్థాయి ఫుట్బాల్ క్రీడలకు శ్రీకారం చుట్టింది ప్రపంచ ఫుట్బాల్ దినోత్సవం సందర్భంగా యువజ్యోతి హైదరాబాద్ టీంలను లీక్స్ పోటీలకు ఆహ్వానించడం జరిగింది ఈ పోటీలు సోమవారం కొనసాగుతాయి ఫుట్బాల్ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కోచ్ మరియు కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు

ఆటలలో రారాజు ఫుట్బాల్,, క్రీడాకారులు ఏకాగ్రత శక్తియుక్తుల సమన్వయం,,, 200 దేశాలకు ప్రియమైన ఆట 500 కోట్ల అభిమానుల క్రీడా,,,, క్రీస్తుపూర్వం నుండి కుజు క్రీడనుండి మార్పు,,,, 1872 లోని ఇండియాలో ఊపందుకున్న ఫుట్బాల్,,, ఒలంపిక్ లో ఫైనల్ కు చేరిన ఇండియా,,, 1952లో ఆసియా గోల్డ్ మెడల్ సాధించిన ఇండియా ఫుట్బాల్ టీం,, తెలంగాణ వాసి కోచ్ అబ్దుల్ రహీం ఆదర్శనీయుడు,,,, ప్రపంచంలోనే అత్యధిక క్రేజీ మరియు అభిమానులు కలక్రీడ,,,, రామాయంపేట ప్రజా జ్యోతి మే 24,, క్రీడా మానవుని కాకుండా సకల జీవరాసులకు స్పందన మరియు జీవశక్తి ఉత్పాదనకు మనుగడకు మార్గం ఆటలు ఆడడం ఆరోగ్యం మానసిక ఉల్లాసం ఆనందం సంతోషాలకు మూలం ఆటల్లో రారాజు ఫుట్బాల్ ఈరోజు ప్రపంచంలో 200 దేశాలు కాకుండా ప్రపంచవ్యాప్తంగా 500 కోట్ల అభిమానుల అద్భుత క్రీడా ఫుట్బాల్ ఇది క్రీస్తుపూర్వం చైనా రాజవంశీల కుజు అనే క్రీడతో ప్రారంభమైందని ఫుట్బాల్ చరిత్ర తెలుపుతున్నది సైనికులకు వ్యాయామం మరియు శక్తి కోసం ఈ క్రీడను షాన్ అనే రాజు నిర్వహించేవాడు అనంతరం అది మార్పు చెందుతూ ఫుట్బాల్ క్రీడా పూర్తిగా మారడానికి వేల సంవత్సరాలు పట్టింది అనంతరం కేం బ్రిడ్జి అమెరికా విశ్వవిద్యాలయంలో దీనికి ఒక రూపం ఏమని బంధాలు ఏర్పాటు చేసిన కొన్ని సంవత్సరాల తర్వాత మార్పులు చేర్పులతో 19వ శతాబ్దంలో పూర్తి క్రీడా మార్పు చెందింది 1848 నుండి 1863 1872 ప్రాంతాలలో ఫుట్బాల్ బ్రిటన్ మరియు బ్రెజిల్ దేశాలలో వ్యాప్తి చెందింది మొదటి మ్యాచ్ ఇంగ్లాండ్ మరియు నిర్వహించడం జరిగిందని చరిత్ర తెలుపుతున్నది ఫుట్బాల్ క్రీడలు యుద్ధ రంగం కనిపిస్తుంది గోల్కీపర్ ఒక రాజుగా అతనికి అంగరక్షకులుగా ఉన్న పది మంది క్రీడాకారులు రక్షిస్తూ ఉండడం ఎదుటి జట్టు దాన్ని ఛేదించి గోల్ చేయడం ఒక అద్భుతం గోల్ చేయడానికి ఏకాగ్రత మరియు పట్టుదల పరుగు శక్తులను అందించేదే ఫుట్బాల్ క్రీడ భారతదేశంలో కూడా బ్రిటిష్ సైనికుల సహకారంతో బెంగాల్లో ఫుట్బాల్ వ్యాప్తి చెందింది బెంగాల్ క్రీడాకారులు అంతర్జాతీయంగా కూడా కీర్తి సాధించడమే కాకుండా ఫుట్బాల్ కు ప్రాణం పోశారు ఇప్పటికీ భారతదేశంలో బెంగాల్ మరియు ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యమైన క్రీడగా ఆయా ప్రజలు ఆదరిస్తారు భారతదేశానికి ఇప్పుడు ఫుట్బాల్ లో కింది స్థానంలో ఉన్న ఒకప్పుడు ఒలంపిక్ లో ఆస్ట్రేలియా లాంటి దేశాలను ఓడించి ఫైనల్ కి వెళ్లి షూలు లేకపోవడంతో స్కూలు లేకుండా ఆడిన భారత జట్టు ఇంగ్లాండ్ క్రీడాకారుల పైశాచిక చర్యలతో ఓటమిపాలైంది 1952 ఆసియా గోల్డ్ మెడల్ సాధించి అప్పుడే భారతదేశం అంతట కూడా 50 సంవత్సరాల క్రితం ప్రతి మైదానంలో ఫుట్బాల్ కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది ఆడడం కూడా అప్పట్లో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఫుట్బాల్ కు ఎంతో ఆదరణ ఉండేది ఇప్పుడు క్రికెట్ మోజులో పడి యువత మరియు విద్యార్థులు కూడా ఎలాంటి కష్టతరమైన ఆటలకు దూరమై ఉన్న ఫుట్బాల్ మాత్రం ప్రస్తుతం ప్రపంచంలో ఇండియా కూడా ముందుకు వెళ్లడమే కాకుండా అనేక ప్రాంతాల్లో క్లబ్బులు ఏర్పడి క్రీడాకారులను అభివృద్ధి చేయడం జరుగుతుంది మన తెలంగాణవాసి సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ సాధించిన ఘనత కోచ్ ఆయన హైదరాబాద్ జట్టును జాతీయస్థాయిలో గెలిపించి నిలబెట్టడమే కాకుండా ఒలంపిక్ లో కూడా భారత జట్టును ఫైనల్ తీసుకువెళ్లి ఆదర్శప్రాయుడుగా తన జీవితం ఫుట్బాల్ కు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఇలా ఫుట్బాల్ ప్రపంచ దినోత్సవం సందర్భంగా అని ఉండాలి రామాయంపేట యువ జ్యోతి ఫుట్బాల్ అకాడమీ 15 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో క్రీడాకారులను తయారు చేయడమే కాకుండా ముగ్గురు క్రీడాకారులు జాతీయస్థాయిలో రామాయంపేట నుండి ఉండడం గర్వకారణం రాష్ట్రస్థాయి ఎన్నో జిల్లా స్థాయి ఫుట్బాల్ క్రీడలకు శ్రీకారం చుట్టింది ప్రపంచ ఫుట్బాల్ దినోత్సవం సందర్భంగా యువజ్యోతి హైదరాబాద్ టీంలను లీక్స్ పోటీలకు ఆహ్వానించడం జరిగింది ఈ పోటీలు సోమవారం కొనసాగుతాయి ఫుట్బాల్ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కోచ్ మరియు కోఆర్డినేటర్ సత్యనారాయణ తెలిపారు